


భగ్నప్రేమికుని మనస్సులా వుంది ప్రకృతి.

బస్సులో ఎక్కి కూర్చుని ముఖంమీద చెమటని తుడుచుకుని నిట్టూర్చాడు, జగన్నాథం.

బస్సు బయలుదేరింది.

ఎదురుగా సూర్యబింబం పశ్చిమ సముద్రంలో కృంగిపోతున్నది. ఆకాశంలోని స్వచ్ఛమైన నీలిమని నల్లని కారుమబ్బులు కబళిస్తున్నాయి.

జగన్నాథం మనస్సు నావిరి కమ్ముకుంటున్నది. అతని హృదయంలో చెప్పలేని ఆరాటంగా వుంది. గుబులు, దిగులు, ఏదో భయం, అశాంతి, ఆవేదన మనస్సులో పెనవేసుకుపోతున్నాయి. ఏదో జరుగబోతోంది!

జగన్నాథం కళ్ళు ప్రకృతిలో లీనమైనయి.

ఈ దారి అంతా అతనికి క్రొత్త కాదు. సుపరిచితమైనదే. ఎన్నోసార్లు ఈ దా వెంటనే ఆ వూరు వెళ్ళాడు. కాని ఆ వెళ్ళటానికీ ఈ వెళ్ళటానికి ఎంతో భేదం. ఎంతో వ్యత్యాసం! ఒకనాడు పల్లెటూరు తన స్నిగ్ధత్వంతో శ్యామలత్వంతో అతన్నా కర్షించినమాట నిజమే, కాని ఈ రోజు—

ఇదో పరీక్ష.

జగన్నాథం చలించిపోయాడు!

అతని కళ్ళు చెమర్చినయి.

నిజానికి జగన్నాథం ఇలా ఉండటానికి వీల్లేదు. ఇన్నాళ్ళ తరువాత అతని వివాహం నిశ్చయమైందంటే అది సంతోషించవలసిన విషయమే. చిన్నప్పటినుంచి అనుకుంటున్న సంబంధమే ఇది. మేనమామ కూతురు.

చాలాకాలం జగన్నాథం ఈ వివాహానికి ఒప్పుకోలేదు అసలు పెళ్ళే వద్దన్నాడు. కాని ఎందుకు వద్దో చెప్పలేకపోయాడు. అతనికి తనని సరోజ ప్రేమిస్తున్నదని తెలుసు. తల్లి ఈ సంబంధం చేసుకోవాలని గాఢంగా వాంఛిస్తున్నదని తెలుసు. కాని అతని మనస్సులో ఏముందో ఎవరితోను చెప్పుకోలేకపోయాడు. అతన్ని ఒక విధమైన జడత్వం ఆవరించింది. అతనిలో ఇచ్ఛ నశించిపోయింది. ఒక విధమైన వెలితితో తనకు తెలీకుండానే బ్రతికాడు.

అయితే తల్లి, మేనమామ ఊరుకోలేదు చిన్నప్పటినుంచి తండ్రి లేని లోటు తీర్చిన మేనమామ, తనే సర్వస్వంగా ఎంచి పెంచిన తల్లి బాధ పడుతుంటే భరించలేకపోయాడు మమతానుబంధం ఆఖరికి జయించింది.

'సరే, మీ ఇష్టం' అన్నాడు నిరాశగా శూన్యాన్ని చూస్తూ.

తల్లి ఆనందంతో ఉబ్బిపోయింది. మేనమామ ఆనందబాష్పాలు రాల్చాడు.

'ఎంత మంచివాడివి బావా!' అనుకుంది సరోజ అతని ఫోటోని తదేకంగా చూస్తూ.

ఇంతమందికి ఆనందం కలిగించినా అతనికి మాత్రం ఆనందం లేదు.

బస్సు అంతకంతకు ఊరు సమీపిస్తున్నది. అతని హృదయంలో భావాలు విశేషాత్మకమైనాయి. అతని మనస్సు హోమగుండం అయింది అతని కంట్లోంచి అశ్రుపుష్పాలు రాలినయి!

ఒక్క ఉదుటన బస్సు ఆగిపోయింది జగన్నాథం ఉలికిపడి ఈ లోకంలోకి వచ్చాడు.

డ్రైవరు దిగి ఇంజను సరిచేస్తున్నాడు.

జగన్నాథం ఆకాశం వంక చూశాడు.

ఆకాశంలో ఎక్కడెక్కడి నుంచో మబ్బులు ఆత్రంగా వచ్చి కూర్చున్నయి. ఒక చుక్క నిరాశగా దిక్కులు చూస్తున్నది.

'త్వరగా కానివ్వు. వర్షం వచ్చేటట్లుంది' అన్నాడు కండక్టర్.

జగన్నాథం వాచి చూసుకున్నాడు.

ఆరున్నర కావచ్చింది.

ఎప్పటికి చేరుతాడో వూరు? మూల మలుపులో దిగి నాలుగు మైళ్ళు నడవాలి. రోడ్డుకూడా సరిగా వుండదు. ఈ చీకటిలో, ఈ వర్షంలో ఎలా వెళ్ళటం? ఇదెక్కడ పెళ్ళి ప్రయాణం!

జగన్నాథం నవ్వుకున్నాడు బాధగా.

ఎన్నో నెలల తరువాత ఆ వూరు వెళ్ళటం. ఏదో జరుగుతుం దనిపిస్తున్నది. తను దేనికి భయపడుతున్నాడో అది నిజంగా జరిగితే — ?

అతని ముఖంమీద తమస్సు అలుముకుని మలినమైంది. అతని హృదయంలో ఏదో పునరావృతం అవుతున్నది.

ఇంత జరుగుతున్నా జగన్నాథం కళ్ళు రెప్పవాల్చని చూస్తూనే వున్నాయి. అతన్ని వెక్కిరిస్తూ తన రెండు చేతులతో కాలచక్రాన్ని తిప్పేస్తున్నది వాచి. ఆఖరికి ఎలాగైతేనేం బస్సు బయలుదేరింది టైం ఎనిమిది కావచ్చింది. అతను దిగవలసిన చోటు వచ్చేసరికి పదయింది.

వర్షం మొదలైంది.

* * *

జగన్నాథం బస్సు దిగి చుట్టూ చూశాడు. భూమ్యాకాశాలను ఏకం చేసింది అజ్ఞానంలాంటి చీకటి. ప్రక్కనే ప్రవహిస్తున్న పంటకాలవలో నీళ్ళు ఎలుపెక్కినయి. ఆ నీళ్లమీద వర్షం మృత్యుదేవతలా నాట్యం చేస్తున్నది

జగన్నాథాన్ని దింపి తన మానాన తను వెళ్ళిపోయింది బస్సు.

అతను ఒక్క క్షణం అలాగే అచేతనంగా నిల్చున్నాడు తన కోసరం ఎవ్వరూ రాలేదు లేదా వచ్చి ఇక ఈ పూట రాడని వెళ్ళిపోయివుంటారు? లేకపోతే ఈ వర్షంలో తన కోసరం ఎవరు కాచుకుని వుంటారు. ఇక ఒంటరిగా నడవాలి.

అతను రోడ్డువెంబడి నడక సాగించాడు. కాని అడుగుపడటమే కష్టంగా వుంది హృదయం బరువెక్కింది. రక్తం విపరీతంగా వేడెక్కి పిచ్చి ఎక్కినట్లు ప్రవహించసాగింది. ఈదురుగాలికి నరాలు జివ్వుమంటూన్నయి. వర్షానికి అతని బట్టలు తడిసిపోయినయి.

దూరంగా దొంగల రావిచెట్టు జడలు విరబోసుకున్న స్త్రీలా నిలబడి ప్రళయ నృత్యం చేస్తున్నది చీకటి వెర్రిగా నవ్వుతున్నది. ఆ చీకట్లో ఏవో ఆకారాలు ఏర్పడుతున్నయి. అతనిలో సహజమైన భయం ఆవరించింది.

ఇదేమిటీ ప్రయాణం? ఇంకా నాలుగు రోజులుంది ముహూర్తం. ఈ రోజే ఎందుకు బయలుదేరా డసలు? క్షేమంగా ఇల్లు చేరగలడా అసలు? బస్సు సరిగా వచ్చివుంటే ఈపాటికి ఇల్లు చేరివుండేవాడు కాని ఈ బస్సులను నమ్ముకుని ప్రయోజనంలేదు!

జగన్నాథం చుట్టూ చూశాడు. అంతా చీకటి. కామంలాంటి చీకటి. కాటుకలా దట్టంగా మూలమూలలా పేరుకుపోయింది.

ఉన్నట్టుండి వర్షం ఎక్కువైంది. ఇక అడుగుపడటం కష్టమైంది.

చీకటి విషపు నవ్వు నవ్వుకుంటున్నది!

ఎక్కడో నక్కలు భయంకరంగా అరుస్తున్నయి.

గాలికి ఆకులు రాలిపోతున్నయి. తీతువులు అరుస్తున్నయి.

జగన్నాథం గుండె జలదరించింది.

ఈ భయం హృదయాన్ని పేస్తుందేమో?

అతను తలెత్తి ఏమన్నా గుడిసెలాంటి దైనా వుందేమోనని చూశాడు

అదృష్టం. దూరంగా ఒక్క చిన్న గుడిసెలో లాంతరు వెలుగు కనిపించింది.

జగన్నాథం కాళ్ళు యాంత్రికంగా ఆ వైపు దారితీసినయి.

అతను ఆ గుడిసెకి ముందున్న అరుగు మీద సూట్‌కేసు పెట్టి ఆకాశం వంక చూశాడు.

ఆకాశం అతన్ని చూసి ఉరిమింది.

అదృష్టం వెంబడి దురదృష్టం కూడా వుంటుందేమో?

ఈ కాస్తసేపు అతను దేన్నో మరిచిపోయినాడు. కాని ఒక్కసారి ఆ మరిచిపోయిన దేమిటో వాస్తవంగా రూపంధరించి అతని ముందు నిలిచింది

హఠాత్తుగా లాంతరు వెలుగు ముఖంమీద పడేసరికి కళ్ళు మిరిమిట్లు గొలిపినట్లయింది ఒక్క క్షణం అతను గుడ్డివాడైపోయాడు వర్షపు హోరు తప్ప ఏమీ వినిపించలేదు.

అయిదునిముషాల తరువాత కళ్ళు యథాస్థితికి వచ్చినయి. అతనిముందు ఇరవయి సంవత్సరాల స్త్రీ లాంతరు పట్టుకు

రిల్లింది. ఆమె ముఖం అద్భుతమైన సౌందర్యంతో వెలిగిపోతున్నది.

జగన్నాథం ఆశ్చర్యంగా ఆమె ముఖంలోకి చూశాడు.

అతని హృదయం దడదడ కొట్టుకుంది. భయంకరమైన విస్ఫోటాత్మకమైన అనుభూతి విద్యుచ్ఛక్తిలా నరనరాల్లోను వ్యాపించింది. రక్తం హృదయాన్ని చీలుస్తూ పరుగెత్తింది. అతని దేహమంతా ముచ్చెమటలు పోసినయి. అతని కాళ్ల క్రింద భూమి కంపిస్తున్నట్లనిపించింది. మరణం అతి సమీపంలోకి వచ్చి నిల్చునట్లనిపించింది.

ఆమెను గుర్తుపట్టాడతను. ఎవరికై భయపడి ఇన్నాళ్ళు ఈ వూరు రాకుండా తప్పించుకున్నాడో ఆమే ఈమె.

ఆమె అలాగే లాంతరు పైకెత్తి పట్టుకుంది. అర్థపూరితమైన ఆమె చూపులు అతని హృదయాన్ని చీలుస్తూ ఎక్కడెక్కడి అనుభవాలనో పరిశోధించినయి.

జగన్నాథం కంపిస్తున్న పెదవులతో 'నువ్వా ఛాయా' అన్నాడు.

అతనికి వణుకు వచ్చింది.

ఛాయ మందహాసం చేసింది.

'గుర్తుపట్టావన్నమాట. పోనీలే, పూర్తిగా మరచిపోయావేమో ననుకున్నాను.' అంది.

జగన్నాథం బాధతో మెలిదిరిగి పోయాడు. అనుకున్నట్లుగా ఇది నిజంగా పరీక్షే.

'రా. లోపలికి. ఇక్కడెందుకు? వర్షం పెద్దదైంది.' అంది.

'వద్దు. ఛాయా, వర్షం కొంచెం సేపట్లో తగ్గిపోతుంది. వెళ్ళిపోతాను.' అన్నాడు కంపిస్తున్న గొంతుతో.

'భలేవాడివి. ఈ రాత్రి ఈ వర్షంలో నిన్ను పోనివ్వటమే! కనీసం మా సరోజ ముఖం చూసైనా ఆతిథ్య మివ్వద్దా? లేకపోతే, 'చూశావా, ఇంత ప్రాణ స్నేహితురాలై వుండి, మా శ్రీవారు, అదేలే కాబోయే శ్రీవారు రాత్రిపూట వర్షంలో తడిసి వస్తుంటే లోపలికైనా రమ్మనలేదు మా ఛాయ—' అని నా మీద నింద వేస్తుంది. ఎవరితోనైనా పడవచ్చుగాని సరోజతో పడలేం బాబు! ముందు లోపలికి రండి.'

అతను లోపలికి తొంగిచూశాడు.

'ఎందుకులే ఛాయా, ఇక్కడ తడవటం లేదుగా—'

ఛాయ నిటార్చింది.

'ఎంత మారిపోయావు జగన్నాథం? ఒకనాడు నా జీవితంలోకి వచ్చావు. ఈ రోజు నా యింట్లోకి రావటానికి భయపడుతున్నావు.'

జగన్నాథం గొంతు మూగబోయింది.

ఆమె అతన్ని మాటలతో చిత్రవధ చేస్తున్నది

'నేనంటే అంత భయమా?' అంది జాలిగా.

జగన్నాథానికి తలెత్తిచూసే ధైర్యం లేకపోయింది.

'పద' అన్నాడు తలవంచుకునే.

ఛాయ లోపలికి వెళ్లింది. అతననుసరించాడు. లోపలికి వెళ్లగానే జగన్నాథం ముక్కు ఎవరో మూసినట్లయింది. అతనికి ఊపిరాడలేదు. సమాధిలో వున్నట్లుగా వుంది.

అతను గాఢంగా శ్వాసపీల్చి ఒక గట్టు మీద కూర్చున్నాడు. సూట్‌కేసు తెరచి టవల్ తీసుకుని తుడుచుకున్నాడు.

'ఈ ఇంట్లో నువ్వొక్కదానివేనా? ఇంకెవ్వరూ లేరా?' అన్నాడు

ఛాయ జాలిగా నవ్వింది.

'ఇంకెవరుంటారు? వీళ్ళిద్దరూ నా చెల్లెళ్ళు. ఆ ప్రక్కనున్న పిల్ల ప్రేమ. ఎవరో చెప్పనక్కర్లేదనుకుంటాను. అయినా నీవల్ల నా పాతివ్రత్యానికి భంగం రాదులే. కూర్చో' అంది.

అతని హృదయం రక్తం కార్చింది.

'చూపించనా?' అంది ప్రేమ మీద దుప్పటి సరిచేస్తూ.

అతనికళ్ళు అస్వప్రయత్నంగా పడుకున్న ముగ్గురు పిల్లలమీదకి తిరిగాయి. చాలా సేపు అతని చూపు ప్రేమమీదే నిలిచిపోయింది.

ఛాయ ప్రేమని చేతుల్లోకి తీసుకుంది.

'వద్దు ఛాయా, నీకు దణ్ణం పెడతాను. ఇప్పటికే ఈ బాధను భరించలేకుండా వున్నాను. నా గుండెల్లో ఎలా అగ్నిపర్వతాలు బ్రద్దలవుతున్నయ్యో నీకు తెలీదు. ఆ పిల్లనిచూస్తే అసలు బ్రతుకలేనేమొ' అన్నాడు వ్యథతో.

ఆమె కళ్ళవెంట నీరు కారింది.

'ఆనాడు 'నా సత్యాన్వేషణకి ఆధారం నువ్వు' అన్నావు. ఇదేనా అన్వేషణ?' అంది గాద్గదికంగా.

అతనికి దుఃఖం ఆగలేదు.

ఎప్పుడు మరిచిపోలేనిది, అతని బాధకు మూలమైంది ఒకనాటి గతం అతని కన్నీరులోంచి జారిపోతున్నది!

ఏమిటది?

* * *

జగన్నాథం గడ్డిపువ్వులాంటివాడు అతనికి తన జీవితంమీదే సరియైన అధికారం లేదు. ఎప్పుడూ ఎవరో ఒకరు దారి చూపవలసి వచ్చేది.


అతను పుట్టగానే తండ్రి పోయాడు. తల్లి వేరే దిక్కులేక కొడుకుని తీసుకుని అన్నదగ్గరకు చేరింది ఆయనకు కూడా వేరే బంధువులెవరూ లేనందువల్లగాని, ఆమె మీద వున్న ఆపేక్షవల్లగాని వారిని చేరదీశాడు. జగన్నాథం స్కూలుఫైనలు దాకా అక్కడే చదివాడు. ఆ తరువాత పట్నం వెళ్లి బి ఏ లో చేరి మొదటిసారే పాసయినాడు. అతను ప్రతిసారి తప్పకుండా పాసవుతూ రావటంవలన కూడా మేనమామ ప్రోత్సాహం లభించింది. కాని దానితోపాటు ఒక్కడే కొడుకవటం వలన తల్లి గారాబం అతన్ని పిరికివాణ్ని చేసింది. అతను ప్రతిదానికి భయపడతాడు. కనీసం తనకు కావల్సిందేమిటో తల్లితోకూడా చెప్పుకోలేని స్థితికి వచ్చాడు.

అతని అయిదోఏడు నడుస్తున్నప్పుడు సరోజ పుట్టింది 'జగన్నాథం భార్య పుట్టింది' అనేవారంతా, ఇదెంతస్థితికి వచ్చిందంటే 'మీ ఆవిడ ఏడుస్తుంటే చూస్తూ వూరుకుంటావేమిరా? వెళ్లి ఎత్తుకో' అని మామూలుగానే అనటం మొదలుపెట్టారు. ఈ ప్రభావం అతనిమీద ఎంతవరకు పనిచేసిందోగాని సరోజమీద బాగా పనిచేసింది. ఆమె అతన్ని భర్తగానే భావించి అలాగే ప్రవర్తించేది. అతని ఎదుట పడటానికి కూడా సిగ్గుపడేది.

కాలేజిలో చేరాక అతనికి ఊపిరాడినట్లయింది. ఇన్నాళ్ళు పరోక్షంగా అతనిచుట్టూ వున్న సంకెళ్ళు తెగిపోయినట్లయింది. అతను స్వేచ్ఛాజీవి అయినాడు. అయితే తల్లి మారిపోసిన పిరికితనం ఎక్కడకుపోయింది? అతన్ననుసరించి కాలేజికికూడా వచ్చింది.

రు. 20 కి గడియారం పొందండి

మాచే క్రొత్తగా కనిపెట్టబడిన స్కీము ద్వారా రు. 147 విలువగల మా రోమర్ పాపులర్ వాచీ రు. 20 లకే పొందండి వెంటనే మా ఆర్డరు పంపండి




Romer Agencies, (AP 15)
Box 1441, DELHI-6.

3 నెలలు ఉచిత బహుమతి

స్త్రీలకు అందాన్నిచ్చే కాశ్మీర్ ఆర్ట్ చీరెలు. సరిక్రొత్త ఆకర్షణీయ వెరైటీ నమూనాలలోను రంగులలోను యిప్పుడు అభిరుచులకు తగినట్లు మా వద్ద గలవు. పెద్ద సైజులలో మాత్రమే లభించును. 1 డీలక్స్-చీరె రు. 11 లు; 2 రు. 20 లు; 3 కి రు. 28 లు; 4 రు. 36/- రెండు లేక అంతకు పై చీరెలకు ఆర్డరు పంపిన వారికి బ్లౌజు గుడ్డ ఉచితం మీ ఆర్డరును పోస్టు పార్శిల్ ద్వారా పంపెదము.



ARVIND AGENCIES (APW-22)
P. B. 1408, Delhi-6.




# ఆత్మసాక్షి

పట్నవాసపు ప్రభావం అతనిలో మార్పు తీసుకువచ్చింది. అతనికి తెలియకుండానే జీవితం మారింది. నాగరికతకి క్రొత్త నిర్వచనం దొరికింది. ముఖ్యంగా కాలేజికి వచ్చే ఆడపిల్లలు అతన్ని ఆకర్షించి కవ్వించేవారు. అతనిలో కోరికలు రంగురంగుల పూలు పూచేవి అయితే అతను భయస్థుడు. అతన్ని చూసి వాళ్ళు సిగ్గుపడటానికి బదులు తనే వాళ్లని చూసి సిగ్గుపడేవాడు. వాళ్లేదైనా కావాలని పలకరిస్తే విన్నీ విననిపించనట్లు జవాబుచెప్పి పరుగెత్తేవాడు. అతని నరాలు వణికిపోయేవి. ఆ తరువాత ఆ సన్నివేశాన్ని తలుచుకొని సిగ్గుతో చితికిపోయేవాడు. ఇక్కడ్నించి ఊహలలో విహరించేవాడు.

సరిగా ఈ సమయంలో ప్రవేశించింది ఛాయ!

ఛాయ సరోజకు ప్రాణస్నేహితురాలు. తరుచు వాళ్ళింటికి వస్తూవుంటుంది. అతను శలవలకి అక్కడికి వెళ్ళినప్పుడు మొదటిసారి ఛాయని చూశాడు. ఆమెను చూడగానే సౌందర్యానికి ఆత్మ వున్నదేమోననిపించింది. అతని జీవితంలో మెరుపు మెరిసింది. అది మొదలు అతని ఆలోచనలు ఛాయ చుట్టూ తిరిగేవి

కేరమ్స్ ఆడటానికి, పేకాడటానికి, సాయంత్రంపూట అలా గుడివైపు షికారు పోయిరావటానికి ఛాయ తప్పనిసరిగా రావలసి వచ్చేది.

ఆమె నిష్కల్మష ప్రవర్తన అతనిలో సిగ్గును పోగొట్టింది. అతను క్రమంగా ఆమెను 'ఛాయా' అని పిలవటం ప్రారంభించాడు. మరి పదిరోజులకు ఆ చనువు మరింత ఎక్కువై అతనికి ఇంకా సన్నిహితం అయింది.

ఆ సన్నిహితత్వంతోనే ఒకరోజు—

'సరు, మధ్యకి రావే, మీ ఇద్దరిమధ్య నేనెందుకు?' అంది ఛాయ.

ముగ్గురు గుడినుంచి తిరిగివస్తూ మామిడితోపు దగ్గర ఆగారు. ఆకాశంలో మబ్బులు ఒకదానికొకటి సన్నిహితం అవుతున్నాయి. ఆకాశంలోని నిర్మలమైన నీలిమ మబ్బుల్లో మాయమవుతున్నది.

సరోజ ముఖం మందార పుష్పం అయింది.

'ఛీ, నువ్వే మరీను' అంటూ—

'ఏమిటి నేను మరీను?' అంది నవ్వుతూ సరోజను అతనిమీదకు త్రోసి.

సరోజ తూలి అతనిమీద పడింది. అతని దేహం జలదరించింది.

అతను నవ్వాడు.

'నువ్వు మరీ ఉడికిపోతావు సరోజ. ఛాయ అంటేమాత్రం వూరుకుంటే సరిపోలా?' అన్నాడు

'అబ్బా, ఇప్పటినుంచే వెనకేసుకొస్తున్నారే' అంది నవ్వుతూ ఛాయ.

'నీకు పెళ్ళయితే మీ ఆయన నిన్ను వెనకేసుకొస్తాడులే' అంది సరోజ.

'నాకు మీ ఆయనలాంటి ఆయన దొరకద్దూ?'

ఆమె నవ్వు అతనికి మత్తెక్కించింది. తడి ఆరని పెదవులు కవ్వించినయి.

'ఇలా అయితే నే పోతాను.'

'అయ్యో, నువ్వు వెళ్ళిపోతే ఎలా? కధానాయికవి.' సరోజకు నిజంగానే కోపం వచ్చింది.

'నా కెందుకు నే పోతున్నా' అంది గబగబా అడుగులు వేస్తూ.

వర్షం ప్రారంభమైంది.

'ఈ మొగుడు వదిలినా వాన మొగుడు వదలడులే నిన్ను.'

సరోజ వెనక్కి తిరిగి వెక్కిరించి పారిపోయింది.

'పిచ్చిపిల్ల ఉత్తకోపంతప్ప ఏమీ తెలీదు.' అంది ఛాయ.

అతని గుండెలు దడదడలాడినయి.

ఇక్కడ ఎవరూ లేరు. తను, ఛాయతప్ప.

'ఏమండోయ్ మహాశయా, ఈ ఆవరణలోకి రండి. వాన పెద్దదైంది. ఇలా ఇంటికిపోతే మొక్క మొలిచి పోగలరు. తరువాత సరోజ నవ్వుతుంది.'

అతను తల వంచుకుని పాడుబడిన దేవాలయపు ఆవరణలోకి వెళ్ళాడు.

చలిగాలి రివ్వున వేస్తున్నది. చీకటి కమ్ముకుంటున్నది కామంలా. వర్షంలో తడిసిన ఛాయ దేహానికి బట్టలు అంటుకుపోయినయి.

'ఏమిటలా చూస్తున్నారు?' అంది తన వంక కళ్ళార్పకుండా చూడటం గమనించి.

అతను త్రుళ్ళిపడ్డాడు. అతనిలో

కోరికల మొగ్గలు విచ్చుకున్నాయి.

ఆమె విరగబడి నవ్వింది

'ఏమిటంత ఆలోచన? సరోజమీద గాలి మళ్ళిందా?'

'నిన్నుగురించే.'

'నన్నుగురించా?'

అతనిలో కోరికలు గంతులేస్తున్నయి.

'ఛాయా!' అన్నాడు ఆశగా, ధైర్యంగా.

'ఊఁ!'

'నువ్వెంత అందమైనదానివి'

ఛాయ నవ్వింది.

'మీ వ్యాఖ్యానానికి కృతజ్ఞురాల్ని.'

'కాదు, చాలారోజులుగా చెప్పాలనుకుంటు న్నాను.

'కాని ఏదో భయం. నువ్వేమైనా అనుకుంటావేమోనని—'

ఆమె మాట్లాడలేదు.

'ఎందుకో చెప్పలేను. నాకు నిన్ను చూస్తుంటే ఉద్వేగం కలుగుతుంది. నా కన్నీటిలో ఆనందంలో నువ్వు తోడుగా వున్నావనిపిస్తుంది. నువ్వు కదిలితే సృష్టి కదులుతుంది. నువ్వు లేకపోతే ఏదో వెలితి నాకు. దాన్నేమనాలి? ప్రేమ అనాలా? నాకు తెలీదు. కాని నా ఈ భావనమాత్రం సత్యం. నేను ఆత్మవంచన చేసుకోటంలేదు.'

ఛాయ పెదవులు కంపించినయి.

'విను—'

'వద్దు. ఇప్పటికే చాలా చెప్పారు. ఇంకా ఏక్కువ చెబితే ప్రమాదం. మీ జీవితంలోకి రావటానికి సరోజ సిద్ధంగా వుంది.'

జగన్నాథం నిట్టూర్చాడు.

'కాని నే నొప్పుకోవద్దూ?'

'ఏం?'

'నాకిష్టం లేదు. ఎందుకో చెప్పలేను.'

'సరోజలో ఏంలేదు?'

'ఏంలేదో, నీలో ఏముందో నాకు తెలీదు. నేను ఇన్నాళ్ళు ఏ శూన్యంలో తడుముకుంటూ బ్రతికానో ఆ శూన్యాన్ని పూడ్చగలదానివి నువ్వు. నాకు నువ్వు కావాలి.'

'పిచ్చి పిచ్చిగా ఆలోచిస్తున్నారు. సరోజ అందమైంది. మిమ్మల్ని ప్రేమిస్తున్నది.'

'కాని నేను ప్రేమించటంలేదు. నువ్వు నన్ను ప్రేమించకపోయినా నేను సరోజని ప్రేమించలేను' అన్నాడతను.

అతని రక్తం వేడెక్కింది. హృదయం వేగంగా స్పందించసాగింది.

'యుగయుగాలుగా నాకు నువ్వున్నావు. నా వెలుగువి నువ్వు. నా అన్వేషణ నువ్వు. అనుభవ పరంపర నువ్వు' అన్నాడు.

చప్పున ఆమె చేయిపట్టుకుని తన చేయి వేశాడు.

'నన్ను నమ్ము' అన్నాడు. ఆ స్పర్శకి పులకించిపోతూ.

'ఉండండి. నన్ను ఆలోచించుకోనివ్వండి.'

'ఏమాలోచిస్తావు.'

'మేము బీదవాళ్ళం.'

'అయితే?'

'నన్ను మీరు వివాహం చేసుకుంటారా?' అంది ఆశగా.

'నన్ను నమ్మవా ఛాయా?' అన్నాడతను బాధగా.

అతనిలో ఉద్రేకం ఎక్కువైపోతున్నది.

'ఎలా నమ్మను? ఇంతకాలం నేను అనుకున్నది ఒకటి, వింటున్నది మరొకటి.'

జగన్నాథం ధైర్యంగా ఆమెను దగ్గరికి లాక్కున్నాడు.

'మనిద్దరికి మధ్య మాటలు లేవు.' అన్నాడు.

ఆమె విసురుగా అతనిమీద పడ్డది.


'ఏమిటండి—' అంది. ఆమె గొంతు బిగుసుకుపోతున్నది.

వర్షపు హోరులో ఆమె స్వరం కలిసిపోయింది. ఆ స్పర్శకి అతని ఉద్రేకం మరింత ఎక్కువైంది. ఆమె నడుము చుట్టూ చేతులువేసి మరింత బలంగా హృదయానికి హత్తుకున్నాడు. ఆమె హృదయంలో తల దాచుకున్నాడు. అతని అన్వేషణకి నిర్వచనం దొరికింది. రంగు రంగుల స్వప్నం యథార్థ జీవితంలో వచ్చి నిల్చింది. అతనిచుట్టూ నందనవనం పరుచుకుంది.

అతని హృదయంలో ప్రేమ యొక్క సమగ్రస్వరూపం సాక్షాత్కరించింది, సౌందర్యపు లోయల్లో పయనించింది మనస్సు.

అతనిలోని పురుషత్వం ఆమె స్త్రీత్వంతో కలిసిపోయి తృప్తిపడింది. అతని ఆత్మ మహా సౌందర్యంతో వెలిగిపోయింది. అతని జీవితం పరిపూర్ణత పొందింది. అతని అనుభవం సంపూర్ణమైంది.

ఎవరూ లేని ఈ సమయంలో పరమేశ్వరుని సన్నిధానంలో అతనామెకి, ఆమె అతనికి ఒకరి నొకరు సమర్పించుకొన్నారు. రూప, రస, గంధ, స్పర్శల కతీతమైన ఒక అనుభూతి ఇద్దరినీ సన్నిహితం చేసింది. అతనిలో 'నేను' అంతరించిపోయింది. అతడు 'ఆమె' అయినాడు. ఈ అనుభూతి ఆత్మాశ్రమం అయింది. ఈ ప్రేమలో సత్యం వుంది, సౌందర్యం వుంది. ఇది భాషకందని మానసిక పరిణామం. ఈ ఆనందంలో తృప్తి వుంది. అతని మనస్సు సౌందర్య శిఖరలకు పయనించింది. ఆనందం అతని హృదయంలో చిరంజీవి అయింది. అతని జీవితంలో కాలం ఆగిపోయింది!



# ఆత్మసాక్షి

ఏ అద్భుత రహస్యాన్నో తీసుకొచ్చిన చినుకులు చెరువులో గుసగుసలాడుతున్నాయి.

వారిద్దరిచుట్టూ చీకటితెరలు కట్టింది.

ప్రేమకి వాంఛకి మధ్య అతని మనస్సు ఊగింది. జీవితంలోని మధురిమ ఈ ఒక్క క్షణంలోనే గూడు కట్టుకుంది. అతని ఆత్మ అమృతమయమైంది. ఇది ఆరాధన. ఒక వరం. ఒకవిధమైన ప్రేమలాలసతో ఒకరిలో ఒకరు ఇమిడిపోయారు. ప్రకృతి పురుషుల కలయికయి ప్రకృతి వివశురాలై పోతున్నది. ఎన్నేళ్ళనుంచి అతని అహం ఆమె చుట్టూ తిరుగుతున్నదో?

అతని హృదయంలో సృష్టి రహస్యం పుటలు విప్పుకుంది. అతని రక్తం ఉత్సాహంతో పరవళ్ళు తొక్కింది అతను మృదువుగా పువ్వులా ఆమెను చేతుల్లోకి తీసుకున్నాడు. ఆమె మనస్సు స్తంభించి పోయింది!

ప్రేమకి అర్థం ప్రేమేఅయి అనుభవంలోకి వచ్చింది, ఒక్కసారి హేమంత ఋతువులో వసంతఋతువు జొరబడినట్లు.

. ఈ ఇద్దరి జీవితాలను కలిపి ఎవరో కుట్టివేస్తున్నారు. ఇద్దరిలోను ఒకే అన్వేషణ! అతను తనవితాను మరిచిపోయినాడు. ఈ ప్రేమానుభూతి నరనరాల్లోను పాకి అతన్ని చైతన్యవంతుడ్ని చేసింది.

ఆమె జుట్టు నల్లగా సముద్రంలావచ్చి అతన్ని కప్పేసింది. పువ్వులో తేనెలా ఆమె అతనిలో నిలిచిపోయింది.

ఆమెకు స్పృహపోతున్నట్లుగానే వుంది.

ఏదో కొత్త ప్రపంచం ఆమె కళ్ల ముందు నిలిచింది. అలసిపోయిన ఆమె ముఖం వింతకాంతితో ప్రకాశించింది. ప్రకృతి రహస్యంగా 'ధృవంతే రాజా వరుణా ధృవం దేవో...' అంటున్నది.

'ఛాయా!'

ఛాయ పలకలేదు. వణికిపోతూ కుప్ప కూలిపోయింది తెగిపోయిన లతలా.

'ఛాయా, ఏమైంది' అదుర్దాగా అన్నాడు.

ఆమె రెండుచేతులతో ముఖం కప్పుకుంది.

'నన్ను నిజంగా వివాహం చేసుకుంటారా?' అంది ఏడుస్తూ.

అతను నెమ్మదిగా ఆమెను లేవదీశాడు.

'లే, ఇలా రా.'

ఆమె లేచి పరికిణీ కట్టుకుంది. వోణీ వేసుకుంది.

'అదిగో దేవాలయం పాడుబడినా దేవుడున్నాడు లోపల. మనిద్దరి అనుబంధానికి దేవుడే సాక్షి. నువ్వే నా సర్వస్వానివి. ఇది మనమంచికే జరిగింది' అన్నాడు.

అతని హృదయం దడదడలాడుతున్నది.

ఆమె నిర్మలమైన మనస్సుతో దేవుడికి సమస్కరించింది.

'మనిద్దరం భార్యాభర్తలం. నన్ను నమ్ము' అన్నాడు ఆవేశంగా ఆమె పెదవులను చుంబించి.

ఆమె అతని పాదాలను కళ్ల కద్దుకుంది.

దేవుని విగ్రహంపైన గూడుకట్టుకున్న సాలెపురుగు గూడులో చిక్కిన ఈగని తినటానికి ఉపక్రమిస్తున్నది.

ఆమె నిట్టూర్చింది. అతని హృదయంలో తల దాచుకుంది.

ఆ మరునాడు ప్రొద్దున అతను కాఫీ తాగుతూంటే సరోజ వచ్చి నిల్చుంది.

'బావా?'

అతను ఆమెవైపు చూశాడు.

'ఒకటడగనా?'

'ఏమిటి?'

'నువ్వు ఛాయని ప్రేమిస్తున్నావా?'

నోటిదగ్గర కప్పు సాసర్‌లో పెట్టి కంగారుగా ఆమెవైపు చూశాడు.

'నేనా? ఏం, అలా అడుగుతున్నావు?' అన్నాడు తడబడుతున్న గొంతుతో.

'రాత్రంతా 'ఛాయా, ఛాయా' అని కలవరిస్తేను, ప్రేమించావేమోనని భయపడ్డాను.'

'భయమెందుకు?'

సరోజ చుట్టూచూసి అతని భుజం మీద తల వాల్చి, సగం సిగ్గుతో, చిరునవ్వుతో, 'ఎంతకైనాసరే. నిన్ను త్యాగం చేసుకోగలశక్తి, నాలోలేదు. నువ్వు నాక్కావాలి.' అంది.

మొదటిసారిగా క్రొత్తమాట సరోజ నోటివెంట విన్నాడు. గొప్ప జీవిత సత్యం తెలిసింది. అతని హృదయంలో పిడుగు పడింది.

'నాలో ఏముంది సరూ?' అన్నాడు భయంగా.

'ఛీ, అన్నీ నేనే చెప్పాలి 'అంది.

అతనింక మాట్లాడలేకపోయాడు. అది మొదలు సరోజ అంటే భయం ఏర్పడింది.

అతను తిరిగి ఫైనలియర్ చదవటానికి వెళ్ళాడు. ఛాయనిగురించిన ఆలోచనలు అతన్ని వెంటాడుతునే వుండేవి ఆ అనుభవం మరిచిపోలేనంత తీయగా మనస్సులో నిలిచి పోయింది.

రెండునెలలు హాయిగా గడిచాయి.

ఆతరువాత ఒకనాడు —

'మీకు,

నేను జ్ఞాపకమున్నాననే అనుకుంటున్నాను. ఆ ధైర్యంతోనే ఈ ఉత్తరం వ్రాస్తున్నాను.

నాకిక్కడ వినబడే మాటలుబట్టి మీకు సరోజకి వివాహం నిశ్చయమైపోయిందని అనిపిస్తున్నది. నాకు, మీమీద నమ్మకం తప్ప వేరే ఏమీలేదు. ఆనాడు గుడిలోవున్న దేవుడు సాక్ష్యానికి వస్తాడని అనుకోను. మీలో మంచితనం వుంది. ఒక స్త్రీని అన్యాయం చేసే శక్తి మీలోలేదు.

ఇదంతా ఎందుకు రాస్తున్నానంటే మనిద్దరి ప్రేమకి చిహ్నం ఫలరూపం ధరిస్తున్నదని అనుమానంగా వుంది. ఇదే నిజమైతే, నా బ్రతుకు నడిబజార్లో నిలుస్తుంది. ఆకిటాకులాంటి నా జీవితం— ముల్లులావచ్చి మీదపడతారో, చక్కగా పరుచుకుని భోజనమే చేస్తారో మీరే నిర్ణయించాలి.

మీ

ఛాయ.'

జగన్నాథం ఈ ఉత్తరం చదివి పిచ్చిపట్టినవాడిలా అయినాడు. అతనికి ఏం చేయాలో తెలిలేదు. అతనిలో దాక్కొన్న పిరికితనం విజృంభించింది రోజులు గడుస్తున్నకొద్దీ ఈ బలహీనత, భయం ఎక్కువైపోసాగినయి.

అతని జీవితం నిస్సారమైపోయింది. నిరాశతో నిండిపోయింది హృదయం. అయితే రోజులు గడుస్తున్నకొద్దీ ఆందోళన ఎక్కువ అవుతున్నది ఏదో చెయ్యాలని ఆరాటం. ఏదీ చేయలేని బలహీనత అలసత్వం.

క్రమంగా అతను జీవితంలోంచి వేరుపడ్డాడు. ఎప్పుడూ ఒంటరిగా గదిలో

(53 వ పేజీ చూడండి)

# ఆత్మసాక్షి

(47 వ పేజీ తరువాయి)

కూర్చునేవాడు. ఎప్పుడూ పరధ్యానము ఏదో ఆలోచన. అప్పుడప్పుడు పెదవులు కదిలిస్తూ ఏదో గొణుక్కునేవాడు. తల్లితో ఏదో చెప్పాలని ప్రయత్నించేవాడు. కాని నోటిదాకా వచ్చి కూర్చునేసరికి మాట పెగిలేది కాదు. ఈ అంతర్వేదనతో నరకం అనుభవించాడు. భూభారమంతా అతనిమీదే వున్నట్లు కృంగిపోయాడు. రాత్రిపూట అప్పుడప్పుడు అతని గదిలోంచి వెక్కి వెక్కి ఏడుస్తున్న శబ్దం వినిపించేది. తల్లి వెళ్ళి తొంగి చూస్తే, అతను ఏదో ఉద్గ్రంథం చదువుతూ, జుట్టు పీక్కుంటూ ఏడుస్తుండేవాడు. ఏమిటి నాయనా అని తల్లి అడిగితే 'ఇబ్బంది - ఏం లేదమ్మా!' అని గబగబా వెళ్ళిపోయేవాడు. అతను కర్తవ్యాన్ని విస్మరించి యాంత్రికంగా జీవించసాగాడు.

అతన్ని చూసి లోకం నవ్వుకుంది.

'జగన్నాథానికి పిచ్చిపట్టిందేమో' అనేవాళ్ళంతా. అతని ముఖం అరక్తమై కాంతిహీనమైపోయింది. అతని చూపులు శూన్యాన్ని చూస్తూ దేన్నో అన్వేషిస్తున్నట్లుగా వుండేవి. అయితే అతని ఈ విలక్షణతలో అర్థం లేదు. తనని తాను సంస్కరించుకోలేక, దేన్నీ మరచిపోలేక దౌర్బల్యంతో బాధపడ్డాడు. అతని జీవితంలో క్రమంగా శూన్యం ఏర్పడుతోంది. అతని మనస్సు గొంగళి పురుగులా ముడుచుకుంది. ఒక విధంగా మొద్దుబారిపోయింది. అతను ఏమీ చెయ్యలేక పోయాడు.

కాలం అతన్ని చూసి హేళనగా నవ్వి జారిపోయింది.

అతనిలో అగ్ని పర్వతాలు ప్రజ్వరిల్లాయి. ఈ ఆవేదన అతన్ని దహించింది. అతనిలో సంఘర్షణ పరాకాష్ఠనందుకుంది. అతని జీవితం సమస్య అయింది.

అతని బాధకి కారణం ఎవరికీ తెలియదు. అతని స్థితి చూసి అయిన వాళ్ళు వివాహం చేసెయ్యమని సలహా చెప్పారు. ఇక్కడే వచ్చింది చిక్కు. పెళ్ళి ప్రసక్తి రాగానే వినబడనట్లు తప్పించుకునేవాడు లేదా ఇష్టం లేనట్లు ముఖం పెట్టేవాడు. అయితే తల్లి వదలలేదు.

చూశారా? తామర రేకులము వంటి ముఖ సౌందర్యమును!!
ఔను దీని రహస్య మేమనగా —
అశోకా శాండల్ వుడ్ - ఫేస్ - టాల్కు & ఆల్ఫర్సన్ పౌడర్సు న




సదా - క్రమముగా ఉపయోగించుటవల్ల నే
మీరు నేటినుంచి ఉపయోగించి - సాటిలేని సౌందర్యమును పొందుడు.
విజయా కెమికల్సు : : మద్రాసు - 7.

పరిమళ బ్రాహ్మీ హేర్ ఆయిల్



సున్నితముగా పరిమళం చేయబడిన ఈ ఆయుర్వేద హేర్ ఆయిల్ మెదడును చల్లపరచి, ఉపశమన గలిగించును. క్రమమైన బ్రాహ్మీ హేర్ ఆయిల్ వాడకం మెదడుకు కలుగు అలసటను తొలగించి, హాయిగా నిద్రపట్టించును. ఆరోగ్యమైన కురులు పెరుగుటకు తోడ్పడును.





బెంగాల్ కెమికల్
కలకత్తా
బొంబాయి
కాన్పూరు

ఒకరోజు పట్టుపట్టి అడిగింది.

'నాతోనైనా చెప్పరా, సరోజ ఎందుకు వద్దు?'

అతని ముఖం తిప్పుకున్నాడు. హృదయాన్నెవరో రంపంతో కోసినట్లయింది.

'చెప్పవేంరా?'

అతని సర్వావయవాలు బాధతో కృంగిపోయినయి.

'ఏమైనాసరే సరోజను చేసుకోవాల్సిందే. దానికి నువ్వంటే ఎంత ప్రేమో తెలుసా? ఎప్పుడు నిన్నే తలుచుకుంటూ వుంటుంది. చిన్నప్పట్నించి అనుకున్న సంబంధం.'

అతను మలినమైన ముఖాన్ని రెండర చేతులలో దాచుకున్నాడు. అతని ముఖానికి ఒకవాడు అరచేతిలో నిండిన ఛాయ కన్నీరు తగిలింది.

'సరోజకేం తక్కువరా? అందం లేదా? కాస్తో కూస్తో చదువుకున్నది—'

అతను కూర్చోలేక లేచాడు.

'లేచావంటే నా మీద ఒట్టే. చాల రోజులనుంచి చూస్తున్నాను. ఏమిటి నీ సంగతి? పెళ్ళి గిళ్ళి లేక సన్యాసుల్లో కలుస్తావా? చెప్పు. మామయ్య మనకు చేసిన ఉపకారాన్నిబట్టి అయినా సరోజను చేసుకోవచ్చు.'

కాళ్ళకు ఎవరో బంధాలు వేసినట్లయి కూలబడిపోయాడు. అతని జీవితానికి పక్షవాతం వచ్చినట్లయింది మనసులో 'నన్నేం చేయమంటావు ఛాయా, నేను చచ్చిపోతున్నాను' అని ఏడ్చాడు.

'ఎవరినన్నా ప్రేమించావా?'

శూలంలా గుచ్చుకుంది తల్లి ప్రశ్న. అతనిలో ఆత్మ విమర్శ ప్రారంభమైంది. అతని హృదయంలో, రాత్రిలో పగిగిపోతున్న పగలు. పాడుబడిన దేవాలయం, భూమిమీద పడి పక్కన నవ్వుతున్న చినుకులు, ఛాయ—అన్ని ఒకొటొకటిగా మెదులుతున్నయి. మనసు నెవరో పిండినట్లయింది. శాంతి లేకుండా పోయింది

'ఏరా?'

అతని గుండె బద్దలైంది. కన్నీరు దాక్కోలేకపోయింది

'నా కన్నీరు చూడటం నీ అభిమతమా? నువ్వే వద్దంటే సరోజ ఏం చేస్తుందో చెప్పలేను ఈ ఇంటి కోడలు కావటానికి సరోజకే హక్కుంది. ఈ తల్లి వద్దను కుంటే నీ ఇష్టం వచ్చినట్లు చెయ్యి.'

తల్లి రుద్ధకంఠంతో అంది.

అతను కరిగిపోయాడు. అతని కన్నీటిలో ఛాయ కరిగిపోతున్నది. అతని భావాలు చెదిరిపోతున్నయి.

ఒకనాడు ఆవేశంలో ఉద్రేకంలో క్షణికాన్ని శాశ్వత మనుకుని అందని భవిష్యత్తు నందుకుందామని అవివేకంతో ఏ తప్పు చేశాడో అది అతని జీవితమనే అరణ్యాన్ని కార్చిచ్చులా దహించసాగింది. అతని జీవితం వెనక్కి నడువసాగింది. అతను నిస్సహాయుడైపోయాడు. మేనమామ ఒత్తిడి ఎక్కువైంది అతను ఆత్మవంచన చేసుకున్నాడు. ఇక వివాహానికి అంగీకరించక తప్పలేదు.

* * *

'ఏడుస్తున్నావా?'

జగన్నాథం తలెత్తాడు.

అతని ముఖం కన్నీటిలో తడిసిపోయింది.

ఛాయ అదోవిధంగా నవ్వింది.

'ఏడ్చి ఏం ప్రయోజనం? ఆ నాడు తెలీలేదా ఈ విషయం? ఏ ధైర్యంతో గుడిలో ప్రమాణం చేశావు? పాడుబడిందని గుడిలో దేవుడు లేడనుకున్నావా? చేతులు కాలాక ఆకులు పట్టుకుని ప్రయోజనం ఏమిటి? కాని ఇప్పుడు కోరింది నీ ఆకులు కావు—నా బ్రతుకు.'

అతను అపరాధిలా తల వంచుకు కూర్చున్నాడు.

ఆమె చిట్టార్చి 'ఉండు. టీ అయినా తెస్తాను' అంది లేస్తూ.

'వద్దు.'

'పరవాలేదు. నా ఆతిథ్యం స్వీకరించు. బీదదాన్ని. ఇంతకన్నా నేనేమీ ఇచ్చుకోలేను.' అంది పొయ్యిలో నిప్పుచేసి.

పొయి భగభగా మండుతున్నది

అతని ఆలోచనలు వేడెక్కిపోతున్నయి. అతనిలో వివేకం మేల్కొంది.

టీకి నీళ్ళు పడేసి వచ్చికూర్చుంది ఛాయ.

'నీ వలన నే నెంత బాధపడ్డానో తెలుసా? నేనే కాదు—కన్నందుకు మా నాన్న.—మా చెల్లెళ్ళు. నే నొక మాయని మచ్చని వీళ్ళకి. పతితురాల్ని. సంఘంలో స్థానం లేనిదాన్ని. నా మూలంగా మా నాన్న ఉద్యోగం కూడా పోగొట్టుకున్నాడు. వేరేగతిలేక ఊరికి దూరంగా ఈ గుడిసెలో అవస్థపడుతున్నాము. రాత్రి అని పగలు అని లేక మా నాన్న అవస్థపడుతున్నాడు. రేపు వీళ్ళ పెళ్ళి ఎలా అవుతుంది?' అని ఒక్క క్షణం ఆగి 'నువ్వంటే నన్ను మర్చిపోయావు గాని నే నలా మర్చిపోలేకపోయాను. నీతో అంతగా ముడిపడిపోయింది నా జీవితం. నీవు లేని నేను లేను అనుకున్నాను. నా కోసరం ఇంత త్యాగం చేస్తున్నానని గర్వపడ్డానుగాని నన్నన్యాయం చేస్తావని కలలో కూడా అనుమానించలేకపోయాను. నా ఉత్తరాలకి జవాబు రాకపోవటంతోగాని నా బ్రతుకు నట్టేట్లో మునిగిందని తెలిలేదు.'

ఛాయ ఆగి, టీ చేయటానికి వెళ్ళింది.

అతని రక్తం టీ నీళ్ళ లాగే సలసల మరుగుతున్నది. గతాన్ని భవిష్యతుని కలుపుతున్నది మనస్సు. ఆత్మ న్యాయాధికారియై ఛాయకన్నా తీవ్రంగా ప్రశ్నిస్తున్నది.

'టీ తీసుకో'

మౌనంగా అందుకున్నాడు.

'నా కథ చెప్పి విసిగిస్తున్నా ననుకోకు. నా బాధ కొద్దీ అంటున్నాను. నా స్థితిలో వుంటే నువ్వేం చేస్తావు?

నీకు ఒక చెల్లెలుంటే ఆమె కిలాంటి అన్యాయమే జరిగితే ఎంత బాధపడతావు? లోకం ఇతరుల తప్పులను భూతద్దంతో చూస్తుంది దొరికిపోయామో చచ్చిపోయామన్నమాటే.'

అతని హృదయం కురుక్షేత్రం అయింది

'నేను నీ అంత నీచానికి దిగజారలేదు ఒక విధంగా నీ పేరు చెప్పి గొడవచేద్దును కాని నీ పేరు బయట పెట్టలేదు. ఎందుకంటావా? ఇందులో నా తప్పుకూడా వుంది నీలో వున్న ప్రమాదకరమైన ఆకర్షణకి లొంగిపోయాను. సరోజకి అడ్డం రావడం నా అభిమతంకాదు నువ్వు అంత తెగేసి చెబుతుంటే నమ్మాను. నాకూ ఆశ వుంది. నేను స్త్రీని. నాలో ఆశలు, కోరికలు వున్నయి. కాని నా బీదతనం వాటన్నిటిని చంపేసింది. నీ మూలంగా అవన్నీ పునర్జన్మనెత్తాయి. నా అరచేతులో నువ్వు పెట్టింది వైకుంఠమని భ్రమపడ్డాను. నా కళ్ళ ముందు నిలిపిన రంగురంగుల స్వప్నాలను చూసి మురిసిపోయాను. నీ కోరికకు లొంగిపోయాను.

నీ వ్యక్తిత్వం గొప్పదని నమ్మి నీవు స్త్రీ

తీరుస్తావని ఆశపడ్డాను. కాని—'ఛాయ ఒక్కసారి దుఃఖం ఆపేసింది.

అతని హృదయం చెరువైంది. అతన్ని తన వాక్చాతుర్యంతో రెచ్చగొడుతున్నది ఛాయ.

ఎవరో అతన్ని మనసులో సంస్కరిస్తున్నారు.

'ఇంతకాలం నే ననుభవిస్తున్నాను నా పిల్లకి తండ్రి ఎవరో చెప్పలేని స్థితికి దిగజారిపోయాను. నా మాతృత్వం వంచనతో కూడుకున్నది అందులో సత్యంలేదు. కాగితపు పువ్వులాంటిది నా మాతృత్వం. ఇక రోజూ నా పాపముందు ఆత్మవంచన చేసుకుంటూ బ్రతకాలి భగవాన్—ఇదెంత శిక్ష?' అంది వెక్కివెక్కి ఏడుస్తూ.

అతని గుండె బరువెక్కింది. ఆమె కన్నీరు అగ్నికణాల్లా అతనిమీద పడుతున్నాయి. తాను చేసిన పాపానికి ఆమె ఎందుకు శిక్ష అనుభవించాలి?

'ఛా—యా!' అన్నాడు ఆవేదనగా.

'ఏం క్షమించమంటావా? పెద్ద మాట చాలా తేలిగ్గా అనేశావు అసలు నాలోవున్న బలహీనతవల్లనే గదా ఇలా చేయగలిగావు. నాది కేవలం కరిగే హృదయమైతే తెలిసేది. అసలు మీరు ఎప్పుడైనా స్త్రీ నిజస్వరూపం గుర్తించారా? కనీసం గుర్తించాలని ప్రయత్నించారా? మా కివ్వవలసిన కనీస గౌరవం ఇవ్వగలరా? ఆలోచించండి'

ఆమె ఆవేశంతో రొప్పుతున్నది

అతను లేచినిల్చున్నాడు గాలికి వాకిట్లో ముందు లాంతరు అటూ ఇటూ వూగుతున్నది.

'నే నిదంతా గుర్తుచేసి నిన్ను బాధపెట్టాలని రమ్మనలేదు. ఏదో ఆవేశంలో అనేశాను. నన్ను మరిచిపో. ఇకనైనా బుద్ధిగా ప్రవర్తించు సరోజను సుఖపెట్టు. అందనివని తెలిస్తే ధైర్యంగా నీ కోరికలను శస్త్ర చికిత్స చెయ్యి. మనిషిగా బ్రతుకు'

అతని మనస్సు వాచిపోయింది అతనిలో విప్లవం ప్రారంభమైంది.

అతనికి జ్ఞానోదయం అయింది.

'ఛాయా' అన్నాడు ఉద్రేకంతో.

'ఏమిటి? నాలో ఇంకేం మిగిలిలేదు. ఎలాగూ నా బ్రతుకింతే.'

అతను బాధగా తలదించుకున్నాడు.

'ఒక్కసారి ప్రేమను చూపించవా?'

ఆమె అడ్డు వచ్చింది.

'ఊహూ! వద్దు దానికి నువ్వెవరో తెలీకుండా వుండడం చాలా మంచిది. నీకు అంతే. ఒకరినొకరు ఎప్పుడైనా గుర్తుపట్టటం తటస్థిస్తే ప్రమాదం—'

'దానికి నేను తండ్రిని.'

'ఎవరికి చెబుతావా మాట?'

'ఛాయా, నన్ను నమ్ము నిజం చెబుతున్నాను. నేను నిన్ను వివాహం చేసుకుంటాను'

ఆమెకి అంత బాధలోను నవ్వు వచ్చింది.

'నన్ను చూస్తే నీ క్కూడా ఎగతాళి అయిపోయింది కదూ? నా దురదృష్టం.'

'లేదు. నిజంగా నువ్వంటే ఎంతో ఇష్టం. కాని ఏదో భయం. ఎవరిదగ్గర బయటపెట్టే ధైర్యం లేకపోయింది.'

'అదే నేను చెప్పేది'

'కాదు. ఆ జగన్నాథం మరణించాడు. ఇప్పుడు ఈ రోజు క్రొత్త జగన్నాథం జన్మెత్తాడు రేపు ధైర్యంగా మన ప్రేమ విషయం చెప్పి మన వివాహం జరిగేటట్టుకి చూస్తాను నీ కా శుభవార్త రేపే పార్టీ నిచ్చి చెబుతాను. అవసరమైతే అందర్నీ త్యాగం చేస్తాను. ఈ రోజే నేను మనిషినైనాను.'

ఆమె మౌనంగా వూరుకుంది.

'నమ్మవా?'

'బ్రతుకుమీద ఆశలేదు. నీలో ఆలస్యంగా సంస్కారం కలిగింది. ఏం ప్రయోజనం?'

'నీతోడు.'

అన్నాడు ఆమె చెయ్యి పట్టుకుని చేతిలో చేయి వేసి.

ఆమె చెయ్యి మంచులా చల్లగా వుంది. అతనికి షాక్ కొట్టినట్లయింది. అతని కళ్ళు గిర్రున తిరిగాయి అతని మనస్సు స్తంభించిపోయింది అతని కళ్ళ ముందు గాఢాంధకారం అలుముకుంది. అతని మేధమత్తుగా జోగింది అతనిలో చైతన్యం విలుప్తమౌతున్నది బాహ్యప్రపంచం పూర్తిగా మరచిపోయినాడు అతని నరాలు లాగుకుంటున్నాయి. భయంకరమైన నీరసం ఆవరించింది.

అతని ఆత్మ అలసిపోయింది అతనికంతా అయోమయంగా వుంది.

'ఏమిటిది ఛాయా, నా కేమిటోగా వుంది!' అన్నాడు,

అతని గొంతు బిగుసుకుపోతున్నది.

ఆమె పలకలేదు ఎవరో పొందుగ్గా కుల మీదనుంచి ఒడిచిపోతున్న శబ్దం వినిపించింది

ఒక మహాలయ స్థితిని పొందాడతను.

అంతా నిశ్శబ్దం భయంకరమైన మౌనం నిశ్చలత!

అతనికి స్పృహ తప్పిపోయింది.

* * *

మరునాడు సూర్యకిరణాలు కళ్ళల్లో గుచ్చుకోగానే అతనికి మెలుకువ వచ్చింది.

అతను కళ్ళు నులుముకుని లేచి కూర్చున్నాడు.



కేశవర్ధిని
నిగనిగలాడే
నిడుపాటి
కేశములను
పెంపొందించును
తయారు చేయువారు:
కేశవర్ధిని ప్రొడక్ట్స్,
మద్రాసు - 14.

ఎలా జరిగింది?

అంతా కలల్లా వుంది.

అతను చుట్టూ చూశాడు. అతని గుండె ఆగిపోయింది.

అదొక మహాశ్మశానం!

తల దిక్కుగా ఒక శవం తగలబడి పోతున్నది. ఉధృతంగా జ్వలిస్తున్నది భరించ లేని వాసన. ప్రక్కగా కపాలాలు వికృతంగా నవ్వుతున్నాయి.

ఎదురుగా మూడు సమాధులు మౌనంగా నిల్చున్నాయి, గతాన్ని భవిష్యత్తుని కలుపుతూ.

జగన్నాథం గాభరాగా చూసి ఒక్క ఉదుటున లేచి నిల్చున్నాడు. అతని బట్టలన్ని బురదతో నిండిపోయాయి. సూట్‌కేసు ఓ మూల పడింది.

ప్రక్కనేవున్న కుండపెంకులో 'టీ' వుంది.

అతనికి నిజంగానే మతిపోయింది. యాంత్రికంగా కాళ్ళు రోడ్డుమీదకు లాగినయి. ఒక్క ఉదుటునలేచి రోడ్డుమీద పడ్డాడు.

అతను క్షణక్షణానికి భయంతో కంపించి పోసాగాడు.

అసలు అలా ఎందుకున్నాడో అర్థం కాలేదు. అతనికి ఛాయ మళ్ళీ కనపడలేదు

ఈ విషయం ఎవరితోను చెప్పలేదు. అసలు ఆ నాలుగు రోజులు ఎవరితోను పలకలేదు ఇల్లు వదల్లేదు కొడుకులో యీ మార్పు చూసి తల్లి సంతోషించింది.


నాలుగు రోజుల తర్వాత అతనికి సరోజతో వివాహం జరిగిపోయింది.

'సరూ, ఛాయ రాలేదేం నీ పెళ్ళికి? అన్నాడు గుండె చిక్కబట్టుకుని.

సరోజ నిట్టూర్చింది.


'ఏం చెప్పను బావా. ఎవడో దుర్మార్గుడు దాన్ని మోసం చేసాడు దానికి అరచేతిలో వైకుంఠం చూపి చివరకు పారిపోయాడు. అవమానం భరించలేక ఆరునెలల క్రితం చెరువులోపడి ఆత్మహత్య చేసుకుంది బావా!' అంది గద్గద స్వరంతో.


ఇవిగో మీ ట్రాన్సిస్టర్ రేడియోకు తగిన శక్తివంతమైన బ్యాటరీలు...
ఎవరెడి 'ఎనర్జైజర్' బ్యాటరీలు ట్రాన్సిస్టర్లకోసం ప్రత్యేకంగా తయారు చేయబడ్డాయి.



ఎవరెడి 'ఎనర్జైజర్' ప్యాక్ బ్యాటరీలు :-
- బ్యాటరీలు పాడై, మీ సెట్టు పాడవదు.
- అంతరాయంలేకుండా బాగా స్పష్టంగా వినిపించేలా చేస్తాయి.
- చాలాకాలం పని చేస్తాయి. గిర్చు కలిసివస్తుంది.
- స్పెషల్ సాకెట్లున్నందున ప్లగ్గులు తలక్రిందులుగా పెట్టేందుకు వీలులేదు. రేడియోలోని ఎలక్ట్రికల్ సిస్టమ్ చెక్కుచెదరకుండా చేసిన లోపలి ఏర్పాటు.

ప్రతి ఒక్క ట్రాన్సిస్టర్ రేడియో, రికార్డ్ ప్లేయర్, రేడియో గ్రామ్‌లకు పనికొచ్చే ఎవరెడి 'ఎనర్జైజర్' ప్యాక్ బ్యాటరీ వుంది. మీ సెట్టుకు పనికొచ్చే దాన్ని యిమ్మని మీ డీలరు నడగండి.




దేశమంతటా కొరత లేకుండా లభిస్తున్నాయి

ఇవికూడా లభిస్తున్నాయి:
నం॥ 286 (9ఓ) రూ॥ 10 75, నం॥ 276-పి (9ఓ) రూ॥ 6.30, నం॥ 275 (ఓ) రూ॥ 5 50, నం॥ 273 (6ఓ) రూ॥ 10 25
ధరలలో పన్నులు చేర్చబడలేదు.

UNION CARBIDE యూనియన్ కార్బయిడ్ ఇండియా లిమిటెడ్

UC 19

విజయ & కో.,
విజయవాడ : గుంటూరు